మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# నేడు జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పర్యటన

### నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 10 ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, కుటుంబ సంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించనున్నారు. శుక్రవారం ఉదయం 8.00 గంటలకు హైదరాబాద్ మంత్రి నివాసం నుంచి బయలు దేరి జిల్లాకు రోడ్డు మార్గాన రానున్నారని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా రంగారెడ్డి జిల్లాలో కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని మాడుగుల మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొని, మధ్యాహ్నం 1:30 గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన పనులు, ఆర్ అండ్ బి రోడ్డు పనులకు శంకుస్థాపన పనులకు భూమి పూజా చేసి ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు కల్వకుర్తి నుండి నాగర్ కర్నూల్ పట్టణానికి రోడ్డు మార్గాన బయలుదేరి, 3.00 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా మెడికల్ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవం, మెడికల్ కళాశాల ప్రాంగణంలోనే 550 పడకల నూతన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన పనులు, తూడుకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన పనులను ప్రారంభించి నుంచి తిరుగు ప్రయాణం అవుతారు. ఇందుకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు జిల్లా సంబంధిత అధికారులు పూర్తి చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు.

### శిశువుల ఆరోగ్యంపై

# శ్రద్ధ వహించాలి

**మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం**

**చిల్డ్రన్ హోమ్ భవనం తనిఖీ**



భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 10 ప్రభాతవార్త:** శిశు గృహలోని శిశువుల ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలో మెట్టుగడ్డ సమీపంలో ఉన్న చిల్డ్రన్ హోమ్ నిర్మాణంలో ఉన్న కొత్త భవనాన్ని, శిశు గృహ, డైట్ కాలేజీలో నిర్మాణంలో ఉన్న కొత్త భవనం నిర్మాణాన్ని, ఎగ్జిబిషన్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న చిల్డ్రన్ హోమ్ భవనాన్ని పరిశీలించి భవనం నిర్మాణం ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. చిల్డ్రన్ హోమ్ భవనంను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. శిశుగృహ ను సందర్శించారు. శిశు గృహలో మెనూ ప్రకారం ఆహారం లేక పోవడం గమనించి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శిశు గృహలోని పిల్లలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని శిశు గృహలోని శిశువులు, బాలల సంరక్షణ విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్య సంరక్షణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించారధని అన్నారు. మెనూ ప్రకారం ఆహారం అందించాలని సూచించారు చిన్నారులకు

.................................................

### నవంబర్ లోపు మహిళా సమాఖ్య

# భవనం పూర్తి కావాలి

**నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, జూలై 10 ప్రభాతవార్త:** నవంబర్ నెల వరకు జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద( నూతన కలెక్టరేట్ బంగ్లా వెనక) రూ.5 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు గడువులోపు పూర్తి కావాలంటే ఇంకా వేగంగా చేపట్టాలన్నారు. పిల్లర్ల దశలోనే పనులు ఉంటే ఎలాగని గుత్తేదారుని ప్రశ్నించారు. నిర్మాణ పనులను వారానికోసారి పర్యవేక్షించాలని డిఆర్‌డిఓ మొగులప్ప, పంచాయతీరాజ్ ఈఈ హిర్యానాయక్‌కు ఆమె సూచించారు. అధికారులు దగ్గరుండి గుత్తేదారు పనులు త్వరితగతిన చేసేలా చూడాలన్నారు. మహిళా సమాఖ్య భవన పనులతో పాటు వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన కొనసాగుతున్న హ్యాండ్లూమ్ భవన నిర్మాణ పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ గుత్తేదారున్ని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో పీఆర్ డీఈ విలోక్, ఏఈలు పాల్గొన్నారు.

.................................................

### చైన్ సిస్టం వ్యాపారాల

# జోలికి వెళ్ళవద్దు

**మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములతో అప్రమత్తంగా వుండాలి: జిల్లా ఎస్పీ**



**నారాయణపేట ప్రతినిధి, జూలై 10 ప్రభాతవార్త:** ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకోనేందుకు సైబర్ నేరగాళ్ల కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు. మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు. ఇలాంటి వారి మాయ మాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక –మిగతా4లో..

# మా పంటకు దిక్కేది..!

- జింకల బెడదతో తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- వందల ఎకరాల్లో పంట నష్టం
- జింకల కోసం 75ఎకరాల కేటాయింపు
- నిర్లక్ష్యం చేస్తున్న ఫారెస్ట్ ఆఫీసర్లు



**దేవుడు వరమిచ్చినా పూజారి అనుగ్రహం తప్పనిసరి అన్న చందంగా మారింది మక్తల్ నియోజక వర్గంలోని రైతుల పరిస్థితి . అరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చే సమయంలో వాటిపై మందలు మందలుగా కృష్ణ జింకలు వచ్చి పంటలను పాడుచేస్తు న్నాయని , వీటి వల్ల ప్రతి ఏడాది వందల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లు తుందని, పెట్టిన పెట్టుబడి కూడా రావడంలేదని వీటిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్థలానికి తరలించి తమ సమస్యకు పరిష్కారం చూపాలని అటవీశాఖ అధికారులకు రైతులు తమ గోడును వ్యక్తపరు స్తున్నారు.**



**మాగనూర్, జూలై 10 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గంలోని రైతులు తాము పండించిన పంటలను కృష్ణ జింకలు పాడు చేస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే ..

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని మాగనూర్, మక్తల్, కృష్ణ, ఉట్కూర్, నర్వ మండలాల్లో పండించిన పంటలపై కృష్ణ జింకలు మందలు మందలుగా వచ్చి పంటలకు నష్టం కలిగిస్తున్నాయని వీటి వల్ల రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని, ప్రతి ఏటా వందల ఎకరాల్లో పండించిన పంటలు పాడైపోతుండడంతో పెట్టిన పెట్టుబడి సైతం రాక తీవ్రంగా నష్టపోతున్నామని , రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోవడంతో, రైతన్నలే రాత్రింబవళ్లు పొలాల దగ్గర కాపలా కాస్తున్నారు. ఉమ్మడి మాగనూర్ మండలంలోని గుడెబల్లూర్, ముడుమాల్, మురహర్ దొడ్డి, పెగడబండ, అడవి సత్యారం, పూంజానూర్, అచ్చంపేట్, మాగనూర్, కున్సీ, తంగిడి, ఐనాపూర్, లింగంపల్లి, సుకుర్ లింగంపల్లి, కృష్ణమూర్తి ఉట్కూరు మండలంలోని కొల్లూర్, మల్లేపల్లి, సమస్తపూర్, పెద్ద పోర్ల, నాగిరెడ్డిపల్లి, మల్లేపల్లి, ఎడవల్లి గ్రామాల్లో ఈ ఏడాది సాగు చేసిన కంది, పత్తి, ఆముదం, పంటతో పాటు వరి పంటను కూడా ధ్వంసం చేస్తున్నాయని దీంతో పెట్టిన పెట్టుబడి రాక అప్పులపాలవుతు న్నామని వీటి బాధ నుండి తమ పంటలను రక్షించాలని రైతులు అధికారులను కోరుకుంటున్నారు.

### నది తీరం జింకలకు అనుకూలం...

కృష్ణానది తీర ప్రాంతమైన మాగనూర్, కృష్ణ, మక్తల్, నర్వ మండలాల్లో దట్టమైన పొదలు ఉన్నాయి. పక్కనే కృష్ణ నది ప్రవహిస్తుండడంతో జింకల ఆవాసానికి అత్యంత అనుకూలంగా ఉంది. జింకలకు ఏదైనా హాని తలపెడితే అధికారులు కఠినమైన చర్యలు తీసుకుంటామని చెప్పడమే తప్ప, జింకలను అదుపు చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### 24 గంటలు గస్తీ కాయాల్సిందే...

మాగనూర్, కృష్ణ, ఉట్కూర్, మక్తల్ మండలం పరిధిలోని గ్రామాల్లో రైతులు పంటలు సాగు చేయాలంటే 24 గంటలు గస్తీ కాయాల్సిందే. అన్నం తినడానికి ఇంటికి వస్తే చాలు జింకలు పంట పొలాలు నాశనం చేస్తున్నాయి. దీంతో పంటలు సాగు చేసిన రైతులు ఒక జట్టుగా ఏర్పడి పంటలను కాపాడుకునేందుకు రాత్రింబవళ్లు పొలాల దగ్గరే ఉంటున్నారు. జింకలను బెదిరించిన ఒక్కసారిగా మందలకు మందులుగా వచ్చి పంట పొలాలను నాశనం చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు.

### జింకల కోసం ప్రభుత్వ భూమి కేటాయింపు...

రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రెండు సంవత్సరాల క్రితమే కృష్ణ మండలం ముడుమల్ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 192 లో 75 ఎకరాల ప్రభుత్వ భూమిని జింకల కోసం ప్రభుత్వం కేటాయించింది. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటివరకు అక్కడ ఎలాంటి పనులు మొదలు కాలేదు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి రైతులకు జింకల నుండి ఉపశమనం కలిగించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.

**జింకలను తరలించాలి...**



ఎంతోకాలంగా జింకల వల్ల పంటలు నష్టపోతున్నాం. ఈ ఏడాది 14 ఎకరాలు పత్తి సాగుచేసిన. మొలక దశలోనే మూడు ఎకరాల వరకు పంటను నాశనం చేశాయి. రైతుల పాలిట జింకలు శాపంగా మారాయి. పెట్టుబడి కూడా రాలేని పరిస్థితి ఉంది. జింకలను తరలించి రైతులకు మేలు చేయాలని అధికారులను వేడుకుంటున్న...

– వెంకటేష్, రైతు అచ్చంపేట గ్రామం

**త్వరలోనే పనులు మొదలుపెడతాం..**

జింకలను సంరక్షించేందుకు ప్రభుత్వం 75 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించింది. ఇంకా కొంత భూమిని కేటాయించే పనుల్లో రెవెన్యూ ఆఫీసర్లు నిమగ్నమై ఉన్నారు. కేటాయించిన భూమి మాకు అప్పగించిన వెంటనే 2.7 కోట్ల పనులకు టెండర్లు పిలిచి, పనులు పూర్తిచేసి రైతుల సమస్యను పరిష్కరిస్తాం.

– అరవింద్, డీఎఫ్ఓ నారాయణపేట



జింకల సంరక్షణ కోసం కేటాయించిన ప్రభుత్వ భూమి

### మా అక్క పేరుమీద రెండెకరాలుంటే

# నిరూపించు..



మాట్లాడుతున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

- సెజ్ నుంచి నా అకౌంట్‌కు డబ్బులు వస్తే చూపించు..
- రంగారెడ్డి గూడాలో ఎండోమెంట్ ల్యాండ్ ఎటు పోయింది?
- బురద చల్లడం, చిల్లర రాజకీయాలు మానుకో..
- జడ్చర్ల మీడియా సమావేశంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, జూలై 10:** జడ్చర్లలో వింత రాజకీయాలు నడుస్తున్నాయని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్ని తొండి మాటలు అబద్ధాలు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారని గతంలో ఇలాంటి చిల్లర రాజకీయాలు ఎవరు చేయలేదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. జడ్చర్ల మండల కేంద్రంలోని సిగ్నల్ గడ్డ వద్ద మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే జడ్చర్ల కు వచ్చినప్పుడల్లా ప్రతిసారి ఏదో ఒక విషయంలో తనపై లేదా బిఆర్ఎస్ నాయకులపై ఆరోపణ చేయడం అన్ని తొండి మాటలు అబద్ధాలు చెప్పడం అలవాటు అయిపోయింది అన్నారు. అనిరుద్ రెడ్డి ముందుగా తన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. తన అక్క పేరుమీద రెండు ఎకరాల పొలం ఉన్నట్లు నిరూపించాలని, రంగారెడ్డి గూడెంలో ఉన్న ఎండోమెంటు ల్యాండ్ ఎటు పోయింది ఎవరు పేరుమీద ఉంది ఆ వివరాలు చెప్పాలని, సెజ్‌లోని కంపెనీల పేరు మీద తన అకౌంట్లో డబ్బులు పడ్డట్లు నిరూపించాలని, బాలానగర్ నుంచి గంగాపూర్ వరకు ప్రస్తుతం కొనసాగుతున్న రోడ్డును తానే మంజూరు చేయించినట్లు నిరూపించాలని, జడ్చర్ల మీదుగా వెళ్ళిన కోదాడ జాతీయ రహదారి విషయంలో పరిహారం ఎక్కడ ఇచ్చారో అది కూడా ప్రజలకు చెప్పాలని లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. అదేవిధంగా జడ్చర్లలో బిఆర్ఎస్ నాయకుల ఇండ్లు కొనడం వల్ల 50 ఫీట్ల కంటే తక్కువ అయ్యేలా రోడ్ల డివైడింగ్ చేశారని ఆరోపించడంలో నిజం లేదని నిరూపించారు. సిగ్నల్‌గడ్డ వద్ద బిఆర్ఎస్ నాయకుడు మన్నెం గోవర్ధన్ రెడ్డి ఇంటి నుంచి తానే స్వయంగా టేప్ సాయంతో కొలిచి 50 ఫీట్లకు పైగానే రోడ్డు విస్తరణ ఉందని నిరూపించారు. ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి అమ్మ విషయంలో కూడా తాను ప్రోటోకాల్ విషయంలోనే మాట్లాడానని, జడ్చర్లలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలంటే ఇక్కడ మండల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు కదా వారు పాల్గొని ఉంటే ఎలాంటి అభ్యంతరం లేదు అని తెలిపారు. జడ్చర్లలో ఎమ్మెల్యే తానా అనిరుద్ రెడ్డి ఇంకా తనకు అర్థం కావడం లేదని లక్ష్మారెడ్డి చమత్కరించారు. తాను సిగ్నల్ గడ్డ నుంచి పాత బజారుకు బజార్ రోడ్డు ఉంది అని హెవీ వెహికల్స్ వెళ్తాయని అది డిజైన్‌లోనే ఉంది అని నిరూపించడం జరిగిందని అదే విషయాన్ని అధికారులు సైతం ధ్రువీకరించిన విషయాన్ని గుర్తు చేశారు. బాధ్యత గల పదవిలో ఉండి జనాలను కన్ఫ్యూజ్ చేయడం ఎంతవరకు –మిగతా4లో..

# నాగల కడుమూరు గ్రామంలో ఉద్రిక్తత

**ఉద్రిక్తతుల మధ్య పల్లవి అంత్యక్రియలు పూర్తి**



గ్రామంలో పల్లవి మృతదేహం దగ్గర పోలీసులు బందోబస్తు

**అమరచింత జూలై10, ప్రభాతవార్త:** అమరచింత మండలంలోని నాగల కడుమూరు గ్రామానికి చెందిన కురువ శివకుమార్‌తో గత మూడేళ్ల కిందట గద్వాల్ జిల్లా కొండపల్లి గ్రామానికి చెందిన పల్లవి తో వివాహము అయింది. వీరిద్దరూ హైదరాబాదులో సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. పల్లవి భర్త శివకుమార్ కట్నం కోసం అనేకమార్లు వేధించే వారిని పెళ్లి కట్నంగా 22 తులాలు బంగారంతో పాటు ఐదు లక్షల నగదు ఇచ్చామని తల్లిదండ్రులు తెలిపారు. అలాగే అధిక కట్నం కోసం పల్లవిని రోజు వేధింపులకు గురి చేసే వారిని అనేకమార్లు తమ కూతురు చెప్పిందని తల్లిదండ్రులు ఆరోపించారు. భర్త వేధింపులు తట్టుకోలేని ఈనెల 5వ తేదీన హైదరాబాదులోని ఏకాదశి రోజు దేవాలయానికి వెళ్లి వస్తానని తమ 11 నెలల బిడ్డ తండ్రికి అప్పగించి వెళ్ళింది. ఇంటికి తిరిగి రాకపోవడంతో భర్త హైదరాబాదులోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈనెల 7వ తేదీన తమిళనాడులోని కోయంబత్తూర్ రైల్వే స్టేషన్లో పల్లవి రైల్వే ట్రాక్పై శవం ఉండడంతోపల్లవి ఆధార్‌కార్డు ఆధారంతో తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. పల్లవి భర్త శివకుమార్ కట్నం వేధింపుల కోసమే ఆమె ఆత్మహత్య చేసుకుందా లేక భర్త శివకుమార్ హత్య చేసి కోయంబత్తూర్‌లో వేశాడా అనే అనుమానాలు తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గురువారం కోయంబత్తూర్ నుండి అమరచింత మండలంలోని నాగర్ కర్నూల్ గ్రామానికి పల్లవి మృతదేహం తీసుకురావడంతో పల్లవి బంధువులు గ్రామానికి చేరుకొని పల్లవి భర్త శివకుమార్ ఇంటిపై దాడికి దిగారు. గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులను ఉండడంతో ఆత్మకూరు సిఐ ఆధ్వర్యంలో భారీగా పోలీసులు చేరుకొని బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే శివకుమార్‌కు పెళ్లి కట్నంగా ఇచ్చిన 18 తులాల బంగారం, 5 లక్షల నగదు ఇవ్వాలని తల్లిదండ్రులు డిమాండ్ చేయడంతో గ్రామస్తులు రైతు వేదికలో ఇరు గ్రామాల మధ్య ఒప్పందం చేసుకొని పల్లవి అంత్యక్రియలు ఉద్రిక్తతల మధ్య నిర్వహించారు.



రైతు వేదిక దగ్గర పంచాయతీ నిర్వహిస్తున్న ఇరు గ్రామాల ప్రజలు

# సామాజిక న్యాయాన్ని పాటిస్తూ పదవుల నియామకం

**15 లోపు జిల్లా కాంగ్రెస్ కమిటీల కూర్పు**

**ఉమ్మడి జిల్లా ఇంఛార్జీ జె.కుసుమకుమార్**

**అన్ని వర్గాలకు న్యాయం :**

**డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే జిఎంఆర్**



మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి

**మహబూబ్‌నగర్‌బ్యూరో, జూలై 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ పదవులనియామకం చేపడుతామని ఉమ్మడి జిల్లా ఇంఛార్జీ ,పీపీసీ సభ్యుడు జె.కుసుమ కుమార్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యేలు, ఇతర నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 15లోపు జిల్లా కాంగ్రెస్ కమిటీల కూర్పు చేస్తామని అన్నారు. ఒక్కో అసెంబ్లీ నుంచి ఒక ఉపాధ్యక్ష, రెండు ప్రధాన కార్యదర్శులు, మండలం నుంచి ఒక కార్యదర్శిని జిల్లా వ్యాప్తంగా అందరి అభిప్రాయంతో నియామకం చేస్తామని అన్నారు. సీనియారిటి బట్టీ, స్థానిక ఎమ్మెల్యేలు, నాయకుల ఏకాభిప్రాయంతో పదవులను నియామకం చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం, ఇందిరమ్మ పాలన నడుస్తున్నదని అన్నారు. పాలమూరు ముద్దుబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి సమర్థవంతమైన పాలన చేస్తున్నారని కొనియాడారు. 50 శాతానికి తగ్గకుండా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉండేలా ఈ కూర్పు ఉండాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షుడి ఎంపిక కోసం ఏఐసీసీ నుంచి పరిశీలకులు వస్తారని అన్నారు. ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ గెలుపు అనేది నల్లేరు నడక అని అన్నారు. డీసీసీ అధ్యక్షులు –మిగతా4లో..

## టెస్సా నూతన కార్యవర్గం ఎన్నిక

**మహబూబ్‌నగర్, జూలై 10 ప్రభాతవార్త:** తెలంగాణ ఎకనామిక్ స్టాటిస్టికల్ సబార్డినేట్ అసోసియేషన్, మహబూబ్‌నగర్ జిల్లాకు సంబందించిన ఎన్నికలకు డా పి. కృష్ణ మోహన్, ట్రెజరర్ టిఎన్‌జిఒ, మహబూబ్ నగర్ జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికలలో బందిగి నర్సిములు, ఉపగణాంక అధికారి, జిల్లా అధ్యక్షునిగా జె.శ్రీకాంత్ మండల ప్రణాళిక గణాంక అధికారి కార్యదర్శిగా, అబ్దుల్ ముజఫర్, మండల ప్రణాళిక గణాంక అధికారి ఉపాధ్యక్షునిగా, విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ మహిళా జాయింట్ కార్యదర్శిగా , జ్యోతి, మండల ప్రణాళిక గణాంక అధికారి, ట్రెజరర్ గా, ఖాజా పాషా,మండల ప్రణాళిక గణాంక అధికారి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, బి.శ్రీకాంత్, మండల ప్రణాళిక గణాంక అధికారి, పబ్లిక్ కార్యదర్శిగా, ఎజె సంతోష్, ఫౌజియా బేగంలు మండల ప్రణాళిక గణాంక అధికారి, ఇసి మెంబర్లుగా 2025,28 సంవత్సరాల పదవీ కాలానికి గాను ఎన్నికయ్యారు. అదే విధముగా బి.రాజేష్ కుమార్ జీ ఉపగణాంక అధికారి టిఎన్‌జీఓ కేంద్ర కార్య వర్గములో ఇసి మెంబరుగా స్థానం కల్పించినందుకు టిఎన్‌జీఓ, మహబూబ్‌నగర్ జిల్లా కార్యవర్గానికి నూతనముగా ఎన్నికైన కార్యవర్గము కృతజ్ఞతలు తెలిపారు.



ఎన్నికైన నూతన కార్యవర్గం

## రూ.2 లక్షల 91 వేలకు దక్కిన గొర్రెల సంత

**ఉప్పునుంతల, జూలై 10 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు గ్రామంలో జరిగిన గొర్రెల సంత వేలంపాట రూ. 2 లక్షల 91 వేలకు కలకొండ మహేష్ దక్కించుకున్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ఉమా శంకర్ అధ్యక్షతన వేలంపాట నిర్వహించారు. మండలంలోని వెల్టూరు గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారి సమీపంలో ప్రతి ఆదివారం జరిగే గొర్రెల సంతకు బహిరంగ వేలం ప్రకటించారు. దీంతో గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్ అధ్యక్షతన గ్రామపంచాయతీ తీర్మానం మేరకు గ్రామపంచాయతీ వారి వేలంపాట రూ. 2 లక్షల 70 వేలకు ప్రకటించగా వేలంపాటలో నలుగురు పాల్గొనగా బల్మూర్ మండలం గోదల్ గ్రామానికి చెందిన కలకొండ మహేష్ రూ.2 లక్షల 91 వేలకు వేలం పాట పాడి గొర్రెల సంత దక్కించుకున్నారు. వేలంపాట నిర్వహించడానికి అచ్చంపేట డివిజనల్ పంచాయతీ అధికారి వెంకట ప్రసాద్, ఎంపిడిఓ మోహన్ లాల్, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ఉమా శంకర్, స్థానికులు గుద్దటి బాలరాజు, దేవేందర్, రాగి భాస్కర్ రెడ్డి, గున్న హర్షవర్ధన్ రెడ్డి, గుద్దటి రాజమౌళి, గోవిందు మహేష్, సైదులు, జంగయ్య, నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ ప్రాంత అభివృద్ధికి కృషి :ఎమ్మెల్యే

**మానవపాడు,జూలై 10 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కృషిచేస్తామని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. గురువారం అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.నియోజకవర్గంలోని అయిజ ఇటిక్యాల,ఎర్రవల్లి, రాజోలి ఉండవల్లి, మండలాలకు చెందిన దాదాపు 289 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే విజయుడు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని పేద ప్రజలకు అందేలా కృషి చేస్తామని తెలిపారు. అందరి సమన్వయంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకురావాలని తదితరులు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కలుగొట్ల పిఎసిఎస్ మాజీ చైర్మన్ గజేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దేవన్న, సుంకన్న, ఆయా మండలాల తహసిల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## జేకే ట్రస్ట్ సేవలకు రుణపడి ఉంటాం

### పేద వృద్ధులకు పెన్షన్ల కార్యక్రమంలో వృద్ధులు

**నవాబుపేట, జూలై 10 ప్రభాతవార్త :** ట్రస్టు అందిస్తున్న సేవలను ప్రతి సేవలకు రుణపడి ఉంటామని నవాబుపేట మండలం జీకే ట్రస్ట్ గురువారం ఏర్పాటు చేసిన 10వ పెన్షన్ల కార్యక్రమంలో వృద్ధ మహిళలు ట్రస్ట్‌ను కొనియాడారు. కొన్ని నెలలుగా జెకె ట్రస్ట్ ఫ్యామిలీ మెంబర్స్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను మండల కేంద్రంలోని ప్రజలు అభినందిస్తున్నారు. ప్రతి ఆదివారం చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే నవాబుపేట సంతకు వచ్చే ప్రజలకు మధ్యాహ్నం ఉచిత భోజనం అందిస్తూ పండగల సమయంలో పేద మధ్యతరగతి కుటుంబాలకు పండగకు సరిపోయే సరుకులు అందిస్తూ గ్రామంలోని వృద్ధులకు వికలాంగులకు నెలకు రూ.100 చొప్పున అందించే పెన్షన్ అందించే కార్యక్రమాలు గ్రామంలో శుభ, అశుభ, కార్యాలకు కూడా తనవంతు నగదును అందజేస్తూ పేదల కుటుంబంలో పెద్ద కొడుకులా సహాయం చేస్తూ గ్రామ ప్రజల మండల, చుట్టుపక్కల గ్రామాల ప్రజల మన్ననలను జెకె ట్రస్టు పొందుతున్నది. ప్రజల కోసం పాటుపడే ప్రజాప్రతినిధిగా జీకే టెస్ట్ నిలుస్తుందని ప్రజలు అభినందిస్తున్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి

**ఉప్పునుంతల, జూలై 10 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాలలో గురువారం ఆ పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు అధ్యక్షతన గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతిలో ప్రతి పౌర్ణమికి ఓ ప్రత్యేకత ఉందని, అజ్ఞానంతోనే అంధకారాన్ని, చీకటిని పారద్రోలే పౌర్ణమి రోజు నిండు వెన్నెల వెలుతురు జ్ఞానానికి చిహ్నంగా భావిస్తారని గుర్తు చేసుకున్నారు. ఈ ఆషాడ శుద్ధ పౌర్ణమి రోజు తర్వాత బుద్ధుడు జ్ఞానోదయం పొంది దుఃఖం నివారణ మార్గాన్ని తన ఐదుగురు శిష్యులకు బోధించడాని, దీన్నే ధర్మచక్రా ప్రవర్తన అంటారని తెలియజేశారు. ఇదే రోజు వేదజ్ఞానాన్ని అందించిన వ్యాస మహర్షి జన్మించాలని తెలియజేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పెద్దల ద్వారా జ్ఞానాన్ని పొంది నైతిక విలువలను తెలుసుకొని సత్ప్రవర్తనతో మెలగాలని సత్కార్యాలు చేసి తాము ఎదుగుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. జ్ఞానాన్ని అందించిన వారికి ఎల్లప్పుడూ వినమ్రంగా ఉంటూ వారిని గౌరవించాలన్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాసులు, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, ఉపాధ్యాయులు చందన, సంగిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

## జల్ సంచయ్ జన్ బాగిదారి గ్రామాల పరిశీలన

**నవాబుపేట, జూలై 10 ప్రభాతవార్త :** డా.ఎం.సుధీర్ కుమార్ సైంటిస్ట్ ఎంఓఆర్‌డిజె ఎస్‌జెపి, జిల్లా డిబిటి అధికారి లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతలు పారిశుద్ధం ప్రజలకు అవగాహన ఉండాలని గురువారం కాకర్లపాడు, కారుకొండ, ఎనుమనుగండ్ల, నవాబుపేట, గురుకుంట, చౌదూరు, రేపల్లి, కొల్లూరు పోమాల్, మల్కాపూర్, గ్రామాలను పరిశీలన చేయడం జరిగింది. నీటి సంరక్షణలో సమాజ భాగ్యాస్వామ్యాన్ని పెంపొందించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జల్సన్ జై జన బాగిదారి కార్యక్రమాన్ని గ్రామాల్లో ఆచరించాలని ఈ ప్రచారానికి గ్రామ ప్రజలు స్థిరమైన నీటి నిర్వహణ ఇంకుడు గుంతలు ప్రోత్సహించడం ద్వారా నీటి సేకరణ నిర్మాణాలను అమలు చేయడానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఏపీవో జ్యోతి, ఈసీ నరసింహచారి, గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రైతు వేదికలో రిజిస్ట్రేషన్లు పరిశీలించిన ఉన్నతాధికారి

**నవాబుపేట, జూలై 10 ప్రభాతవార్త :** గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికను జడ్చర్ల వ్యవసాయ సహాయక సంచాలకులు ఆంజనేయులు పరిశీలించారు. రైతుల నమోదు ప్రక్రియ పక్కాగా తప్పులు లేకుండా నమోదు చేయాలని అంతర్జాలంలో నమోదు చేసుకునేలా రైతులకు వారి వారి గ్రామాలలో గ్రామపంచాయతీ అధికారుల సమక్షంలో మొబైల్ నెంబర్ ఆధార్‌కార్డు పట్టా పాస్‌బుక్ అనుసంధానం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం అందించే వ్యవసాయ పథకాలకు అర్హతలు ఉంటాయని కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలనుండి ప్రయోజనం చేకూరనుందని రిజిస్ట్రేషన్ చేసుకొని రైతులకు పథకాలు వర్తించవని ఈ సందర్భంగా తెలియజేశారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరించడం ప్రారంభించారు. ఈ నెల 20వ తారీకు వరకు రైతులు తమ తమ గ్రామాలలోని అగ్రికల్చర్ ఆఫీసర్‌తో ఆధార్ కార్డు ఫోన్ నెంబర్‌లను తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు కృష్ణ, కిషోర్ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



రిజిస్ట్రేషన్లు పరిశీలిస్తున్న ఉన్నతాధికారి

# దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలి

### తహసీల్దార్లను ఆదేశించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు

**వనపర్తి, జులై 10 ప్రభాతవార్త :** భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు తహసీల్దార్లను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ నుండి తహసిల్దార్లతో రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు పరిష్కారమయ్యాయి ఇంకా ఎన్ని పెండింగ్లో ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 15 నాటికి ఏ ఒక్క దరఖాస్తు పెండింగ్ లేకుండా చూసుకోవాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. అందువల్ల వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేసుకొని అవసరమైన వారికి వెంటనే నోటీసులు పంపించాలని సూచించారు. ప్రజలు దరఖాస్తు చేసిన సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని, నూతన భూ భారతి చట్టం మేరకు సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిందిగా సూచించారు. చాలా దరఖాస్తులు తహసిల్దార్ లాగిన్‌లోనే పరిష్కరించవచ్చని వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఆర్డీఓ లాగిన్‌కు పంపించాల్సింది ఆర్డీఓ కు మిగిలినవి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. అన్ని దరఖాస్తులకు తప్పకుండా రికార్డులు పెట్టాలని, ఒకవేళ ఏదైనా దరఖాస్తును తిరస్కరించాల్సి ఉంటే స్పీకింగ్ ఆర్డర్ ద్వారా తిరస్కరించి దరఖాస్తుదారుకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులను పరిష్కరించే ప్రక్రియ వేగవంతం చేయాలని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. అదేవిధంగా నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం కొరకు అర్హులైన కుటుంబాల నుంచి వేగంగా దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డి సెక్షన్ సూపరిడెంట్ మదన్, ఏవో భాను ప్రకాష్, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్

# స్థానిక ఎన్నికల్లో మార్పులు తక్షణమే పూర్తి చేయాలి

**ఆత్మకూర్ జూలై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలోని మక్తల్ నియోజకవర్గానికి సంబంధించి మార్పులు చేర్పులు తక్షణమే పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా జాయింట్ కలెక్టర్ సంచిత్ గన్వార్ వెల్లడించారు. గురువారం రోజు ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన బూత్ స్థాయి అధికారుల శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అమరచింత ఆత్మకూరు మండలాలలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎందుకు గాను ఓటర్ లిస్టులో మార్పులు చేర్పులకు సంబంధించి ఫారం 8లో సంపూర్ణ విషయాలను గుర్తించి తక్షణమే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారులు విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని మండలాల వారీగా గ్రామాలలో ఓటర్ లిస్టులో ప్రభుత్వ కార్యాలయాల వద్ద పెట్టడం జరిగిందని ఎందుకు సంబంధించి ప్రజలు కూడా అధికారులకు సంపూర్ణ సహకారం అందించి ఎన్నికల నిర్వహణకు తోడ్పాటు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు సమావేశానికి ఆత్మకూర్ తాసిల్దార్ చాంద్ పాషా అధ్యక్షత వహించగా వనపర్తి జిల్లా డిఆర్డిఏ పీడీ ఉమాదేవి ఆర్డీవో సుబ్రహ్మణ్యం పలువురు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




శిబిరంలో మాట్లాడుతున్న జిల్లా జాయింట్ కలెక్టర్ సంజిత్ గంగవరం

# భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శం

**వనపర్తి రూరల్, జూలై 10 ప్రభాతవార్త:** భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమని బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పిలుపుమేరకు గురుపౌర్ణిమ సందర్భంగా గురువారం నాడు జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ లలిత కళాతోరణంలో జిల్లా కన్వీనర్ పెద్దిరాజు ఆధ్వర్యంలో గురుపూర్ణిమ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని, గురుపూజోత్సవం సందర్భంగా వ్యాస మహర్షిని మనందరం పూజిస్తున్నామని, గురువు లేకుండా శిక్షణ లేదని, చీకటిని పారద్రోలి వెలుగుని ఇచ్చేవారు జ్ఞానోదయాన్ని కల్పించేవారు గురువు అని మన అందరిని ఈ స్థాయిలోకి తీసుకొచ్చిన గురువులను స్మరించుకోవడం వారిపట్ల కృతజ్ఞత భావంతో ఉండడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ నాయకులు పదవే పరమావధిగా కాకుండా ప్రజలే పరమావధిగా పీపుల్ ఓరియెంటెడ్ పాలిటిక్స్ గా ఉండాలని, ఇంజనీర్ ఫెయిల్ అయితే బ్రిడ్జి కూలిపోతుంది కానీ ఒక రాజకీయ నాయకుడు ఫెయిల్ అయితే సమాజం కూలిపోతుందన్నారు. ప్రజలు కూడా రాజకీయ నాయకులను చిన్నచూపు చూడొద్దని రాజకీయ నాయకుడు సమాజాన్ని నడిపే గురువు లాంటివాడని ఆయన సన్మార్గంలో నడిచినప్పుడు మాత్రమే సమాజం చల్లగా ఉంటుందని ఆ రాజకీయ నాయకున్ని ఎన్నుకునే విషయంలో ప్రజలందరూ అప్రమత్తతతో ఉండి బాధ్యత గల నాయకుడిని ఎన్నుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, ఉత్తమ ఉపాధ్యాయులు, సాహితీవేతలు మార్షల్ ఆర్ట్స్ శిక్షకులను ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కళాకారులను సన్మానిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ

# ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

### జననేత జనంపల్లి అనిరుధ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

**బాలానగర్, జూలై 10 ప్రభాతవార్త :** బాలానగర్ మండల పరిధిలోని పెద్దబాయి తాండ గ్రామ పంచాయతీలో మంజూరైన 18 ఇందిరమ్మ ఇళ్ల పట్టా పత్రాలను స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల నిరుపేదల నిరీక్షణకు తెరదించుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం హర్షించదగిన విషయం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు కనీస ఒక ఇల్లు కూడా మంజూరు కాలేదన్నారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి కాని లబ్ధిదారులకు, కచ్చితంగా రెండవ విడతలో మంజూరు అవుతాయన్నారు పెద్దబాయితండా గ్రామపంచాయతీ పరిధిలోని గోరిగడ్డ తాండలో గత పది సంవత్సరాల నుండి ఇల్లు లేక నివసిస్తున్న అంజమ్మకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో గురువారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అంజమ్మ మాట్లాడుతూ, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, ఎమ్మెల్యే మాతృమూర్తి శశికళ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు నేనావత్ వీరేందర్ నాయక్, పంచాయతీ సెక్రటరీ వినయ్, మాజీ వార్డు సభ్యులు రవీందర్ నాయక్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జర్పుల వినోద్, శ్రీనివాస్, శ్రీనాథ్ నాయక్, అరుణ్‌నాయక్, చందు నాయక్, గోవింద్ నాయక్, భాస్కర్ నాయక్, మహేష్ నాయక్, బధ్యానాయక్, సురేష్ నాయక్, రవి నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న శ్రీనివాస్

### అజ్ఞానాన్ని తొలగించి వెలుగుని నింపే వారే గురువులు

# చిట్లంకుంటలో ఘనంగా గురుపుజోస్తవం

**అచ్చంపేట, జూలై 10 ప్రభాతవార్త:** అజ్ఞానమనే అందకారం నుండి జ్ఞానమనే వెలుగులోకి మన జీవితాన్ని నడిపించే మన జీవిత రూపశిల్పి గురువు, ఆ గురువును పూజించే పవిత్ర దినం గురు పౌర్ణమి. సనాతన హైందవ సమాజంలో గురువుకు తల్లిదండ్రుల తర్వాత స్థానం దక్కింది. పూర్వ కాలంలో గురువులను శిష్యులు ప్రసన్నం చేసుకొని వారి నుంచి విద్యా బుద్ధులు నేర్చుకునేవారు. ఆశ్రమంలోనే ఆయనతో పాటు నివశించేవారు. గురు పూర్ణిమవ్యాసపూర్ణిమ అని అంటారు. ఈ రోజున గురువులను పూజించి గౌరవిస్తారు. గురు పూర్ణిమ రోజునే వ్యాసమహర్షి జన్మించినట్టు పురాణాలు చెబుతున్నాయి. ఆయన జన్మదినాన్ని ఒక మహాపర్వదినంగా జరుపుకోవడం తరతరాలుగా కొనసాగుతోంది. ఈ రోజున గురు భగవానుడిని, వ్యాస మహర్షిని పూజించే వారికి అష్టైశ్వర్యాలు కలుగుతాయి. గురు పౌర్ణమి సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గం పదరా మండలంలోని చిట్లంకుంట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ హాథిరాం బాబాజీ గురువుకు తమ శిష్యులు పాదపూజ నిర్వహించి గురు అనుగ్రహాన్ని పొందుతున్నారు. జీవితానికి వెలుగునిచ్చే గురువులకు సేవ చేయడంలో పరామర్థం దొరుకుతుందని గురు సేవ చేస్తున్నారు. గురు పూజ నిర్వహించిన అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికీ మహా నైవేద్యం సమర్పించి, పల్లకి సేవ నిర్వహించారు. గురుపుజోస్తవం సందర్భంగా స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు వేలాదిగ తరలి వచ్చారు. కార్యక్రమములో భక్తులు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## కరెంట్ షాక్ తో రైతు మృతి

**ఖిల్లా గణపురం. జులై 10, ప్రభాతవార్త:** కరెంటు షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన సలికలాపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గుళ్ళ నాగయ్య 32 రైతు ఈనెల 9న బుధవారం రోజు సాయంత్రం 6 గంటల ప్రాంతంలో తన పొలం నందు వరి నారుకు బోరు మోటర్ తో నీళ్లు పెట్టడానికి వెళ్ళాడు. రాత్రి 8 గంటలైనా మృతుడు ఇంటికి రాకపోవడంతో వ్యవసాయ పొలం దగ్గరికి వెళ్లి చూశారు. స్టార్టర్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు వైర్లు చేతికి తగిలి అక్కడే మృతి చెందాడు. గురువారం భార్య గూళ్ళ లక్షీ ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చినట్లు ఎస్సై నరేష్ తెలిపాడు.

## ప్రభుత్వ భూ ఆక్రమణలపై సర్వే నిర్వహించిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు



సర్వే నిర్వహిస్తున్న ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు

**బాలానగర్, జూలై 10 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ భూ ఆక్రమణలపై రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. బాలానగర్ మండల కేంద్రానికి చెందిన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు కలిసికట్టుగా సర్వే నిర్వహించారు. చిన్న చెరువు అలుగు కాలువ, చెరువు కట్ట కింద బఫర్ జోన్, చిన్న చెరువు కట్టకింద నక్షబాట, మండల కేంద్రంలో స్థానిక విలేకరులకు కేటాయించిన ఇళ్ల స్థలాలకు సంబంధించిన భూమి, రైల్వే స్టేషన్ పాత బిటి రోడ్డు, మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి గుట్ట పక్కన ప్రభుత్వ భూముల సర్వే నిర్వహించారు.

## ఘనంగా గురు పూర్ణిమ దినోత్సవం

**నవాబుపేట,జూలై 10 ప్రభాతవార్త :** గురుపూర్ణిమ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో కాంగ్రెస్ మండలనాయకుల సమక్షంలో గురుపూర్ణిమ పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్యతో పా టు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ జిల్లా యువజన అధ్యక్షులు వాసు యాదవ్, నవాజ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీహరి, కోట్ల రాజేష్, సత్యం,రమేష్ గౌడ్, బంక వెంకటయ్య, బంక అంజన్ కుమార్, దామోదర్, నర్సింలు, శివకుమార్, మచెందర్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్‌లో అందుబాటులో యూరియా

**భూత్పూర్,జూలై 10,ప్రభాతవార్త :** భూత్పూర్ పీఏసీఎస్‌లో రైతులకు యూరియా అందుబాటులో ఉంచామని సొసైటీ అధ్యక్షుడు కదిరే అశోక్‌రెడ్డి,కార్యదర్శి రత్నంలు గురువారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు.భూత్పూర్ మండలంలోని రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎకరాకు 50కేజీల బస్తాచొప్పున పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు.

## ప్రభుత్వ బాలికల పీఎస్ పాఠశాలలో ఎఐ ల్యాబ్ ప్రారంభం



ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న స్పెషలాఫీసర్ వేణుగోపాల్,ఎంఈఓ

**భూత్పూర్,జూలై 10,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ కేంద్రంలోని బీసీకాలనీలో ఉన్న ప్రభుత్వ బాలికల పాఠశాలలో గురువారం కంప్యూటర్ ఆర్టిఫిషియల్ ఇంటిలీజెంట్(ఏఐ)ల్యాబ్‌ను మండల స్పెషలాఫీసర్ వేణుగోపాల్,మండల విద్యాధికారిణి ఉషారాణి ప్రారంభించారు.బాలబాలికలకు కంప్యూటర్ ద్వారా డిజిటల్ విద్యావిధానాన్ని అవగాహన కల్పించారు.అనంతరం పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అక్షయపాత్ర మధ్యాహ్న భోజనాన్ని సరఫరా చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఆనందమ్మ,క్లస్టర్ సీఆర్పీ ఠాగూర్,పాఠశాల హెచ్ఎం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యంపై కేసు నమోదు

**మానవపాడు,జూలై 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జల్లాపురం గ్రామానికి చెందిన బతికిన ప్రేమరాజు (25) అదృశ్యంపై యువకుని తండ్రి హుస్సేన్ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రకాంత్ తెలిపారు. గతనెల 30న ఇంట్లో నుంచి వెళ్ళిపోయి ఇంతవరకు రాకపోవడంతో చుట్టుపక్కల బంధువుల వద్దకు వెళ్ళి వెతికిన తన కొడుకు ఆచూకీ లేకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

## కృత్రిమ మేధాతోనే విద్య బోధన:ఎంఈఓ



పిఎస్ హెచ్ఎంలకు నోటు పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, జూలై 10 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో కృత్రిమ మేధాతో విద్యార్థులకు విద్యా బోధన జరుగుతుందని ఎంఈఓ మురళీకృష్ణ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని మండల వనరుల భవనంలో ఏఐతో కూడిన కంప్యూటర్లను ఎదులాపూర్, మద్దూర్, అల్లిపూర్, సిసి కుంట (బాలురు) ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. వీరికి ఐదు రకాల నోటు పుస్తకాలను కూడా అందజేశారు. మండల వనరుల భవనం ప్రాంగణంలో ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహ ఏర్పాటు చేసేందుకు భూమిపూజ చేశారు. మద్దూరు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు రాజేశ్వరి, కుమారుడు విహాన్ రెడ్డి జన్మదిన సందర్భంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను ఎంఈఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల జిహెచ్ఎంలు మాధవి, చంద్రశేఖర్ రెడ్డి, పిఎస్ హెచ్ఎంలు నేపాల్, పర్వీన్, రాములు, ఉదయ భాస్కర్, సీఆర్పీలు విజయ్‌సింహా, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మత్స్య రైతుల దినోత్సవం

**నారాయణపేట ప్రతినిధి, జూలై 10 ప్రభాతవార్త:** జిల్లా మత్స్య సహకార ఆధ్వర్యంలో ఈరోజు జాతీయ మత్య దినోత్సవం పురస్కరించుకొని మత్స్య కారులు కేక్ కటింగ్ జరుపుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కాంత్ కుమార్ మాట్లాడుతూ ముదిరాజులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం జీవో నంబర్ 69 ద్వారా రాబోయే కాలంలో మన జిల్లాకు రిజర్వాయర్లు ఏర్పాటు కావడం ద్వారా మత్స్య సంపద పెరగడం. మన జిల్లావాసి డా. వాకిటి శ్రీహరి మత్స్యశాఖ మంత్రి ఎమ్మెల్యే డా. పర్ణికరెడ్డి సహకారంతో జిల్లా అభివృద్ధికి శుభసూచికంగా భావించవచ్చు అని అన్నారు. త్వరలో చేప పిల్లల పంపిణీ టెండర్ల నోటిఫికేషన్ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరాఫ్ నాగరాజు, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్‌ఏ రెహమాన్, జిల్లా మత్స్య శాఖ ఉపాధ్యక్షులు నీరటి నరసింహ నాయుడు, జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్లు శ్రీనివాస్, ఆనంద్, హనుమంతు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోనంగిరి హనుమంతు జిల్లా ఆర్టిఏ నెంబర్ పోశల్ రాజేష్ ,కార్ల భీమయ్య పట్టణ మత్స్య శాఖ అధ్యక్షులు వెంకటప్ప, రాము, మారుతి తదితరులు పాల్గొన్నారు.



మత్స్యరైతుల దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## రియల్ ఎస్టేట్ వ్యాపారిపై హత్యాయత్నం

■ కేసు నమోదు చేసిన పోలీసులు

**బాలానగర్, జూలై 10 ప్రభాతవార్త:** బాలానగర్ మండలంలోని చెన్నంగుల గడ్డ తండాపరిధిలోని కస్తూరిబా పాఠశాల ఎదురుగా రియల్ ఎస్టేట్ వ్యాపారి బాలు నాయక్‌పై హత్యాయత్నం జరిగింది. ఎస్సై తెలిపిన వివరాల మేరకు, రాజాపూర్ మండలం సింగమ్మ గూడ తాండ గ్రామపం చాయతీ పరిధిలోని కేశ్యా నాయక్ తండాకు చెందిన సభావత్ బాలు నాయక్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవాడని, గురువారం గుర్తు తెలియని వ్యక్తులు, తెల్ల కలర్ ఇన్నోవా క్రిస్టా కారుతో గుద్ది బాలు నాయక్ పై దాడి చేసి హత్యా ప్రయత్నం చేశారన్నారు. బాలు నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.



రియల్ ఎస్టేట్ వ్యాపారి బాలునాయక్

## బదిలీలతో కూడిన పదోన్నతులు చేపట్టాలి

**పెబ్బేరు, జూలై 10 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. మండలలోని పలు ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలో ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్ నుంచి హెచ్ఎంలకు, ఎస్‌జిటి నుంచి స్కూల్ అసిస్టెంట్లకు బదిలీలతో కూడిన పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలు చేయకుండా పదోన్నతులు కల్పిస్తే సీనియర్ ఉపాధ్యాయులు నష్టపోతారని తెలిపారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. 2008 డీఎస్సీ నుండీ ఇటీవల నియమితులైన ఉపాధ్యాయులకు ఆరు నెలలుగా వేతనాలు వేతనాలు లేనందున వెంటనే చెల్లించాలని కోరారు. కేజీబీవీ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉపాధ్యాయులను, ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా మండల నాయకులు నరసింహ, ఈశ్వర్ గౌడ్, వెంకటేశ్వర రెడ్డి, రామచందర్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## అత్యధిక రక్త దాతలను అభినందించిన ఎమ్మెల్యే,కలెక్టర్

**నారాయణ పేట రూరల్, జూలై 10 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణ కేంద్రం లోని గాంధీనగర్ సాయిబాబా దేవాలయం దగ్గర ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో అన్న దానం విద్యాదానం కంటే ఇవన్నీ చేయాలంటే ప్రాణం ఉండాలి. అలాంటి వారికి అత్యవసర సమయంలో రక్త దానం చేయాలి చేయడానికి ముందుండాలి అలాంటి వారిలో నారాయణపేట పట్టణానికి చెంది ననారాయణపేట జిల్లా మొత్తంలోనే పట్టణానికి చెందిన కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ అత్యధికంగా 65 సార్లు రక్తదానం చేశారు. అలాగే తాజ్ యూసుఫ్ ఏకంగా 33 సార్లు రక్తదానం చేసి గొప్ప వ్యక్తులుగా నిలిచారు. వారిని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎమ్మెల్యే డా.చిట్టెంపర్ణికరెడ్డిలు అభినందించారు. ఎంతో మంది ప్రాణాలు కాపాడిన వ్యక్తిగా ఎంతోమంది యువకులకు ఆదర్శంగా ఇలాంటి యువకులు ముందుకు రావాలని ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను ఆకుటుంబాలను కాపాడిన వారమవుతామని జిల్లా కలెక్టర్ అన్నారు. అలాగే నేటి యువత స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీల నాయకులు ప్రతి ఒక్కరు రక్తదానాలు చేయడానికి ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.




రఘువీర్ యాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## అలరించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు



మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న మహిళలు

**మక్తల్ టౌన్, జూలై10 ప్రభాత వార్త:** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ ఆధ్వర్యంలో జిల్లా సమాచార పౌర సంబం ధాలశాఖ తెలంగాణసాంస్కృ తిక సారథి కళాకారులు గురు వారం ఉదయం మక్తల్ నియో జకవర్గంలోని జక్లేర్‌లో ఇందిరా మహిళాశక్తి సంబరాలను అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పాటలు పాడుతూ నృత్యాలు ప్రదర్శిస్తూ ప్రతి మహిళమహిళా సంఘం ద్వారాఆర్థికంగా సామాజికంగా ఎదగాలని తద్వారా కుటుంబంలో సుఖ శాంతులు ఉండేలా కృషి చేయాలని తెలియజేశారు. కుటుంబంలో ఉన్న కిశోర బాలికలు పదవ తరగతి 12వతరగతి పాసైన పిల్లలు ఆర్థికంగా ముందుచూపుతో మహిళా సంఘాలుగా ఏర్పడచ్చని చెప్పారు.నేడు ప్రభుత్వం కిశోర బాలికల ద్వారాపొదుపు ఏర్పాటు చేస్తుంది. విడిపోయిన సంఘాలు ఏ గ్రేడ్‌కు చేరుకుంటే వడ్డీలేని రుణాలను ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాకారులు ఇందిరా మహిళా శక్తి సంబరాల సందర్భంగా ప్రతి మహిళ చైతన్యమైతే కుటుంబం బాగుపడుతుందని,"చేయి చేయి కలపాలి వెలిగెత్తి చాటాలి" అనే పాటల ద్వారా మహిళలను చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఏపీఎంలు, సీసీలు,లీడర్లు, బుక్కీపర్లు మహిళలు తదితరులు కళాకారులు రవిశంకర్ కిరణ్, ఎర్రబాలయ్య, అరుణ, సుగుణ పాల్గొన్నారు.

## అలంపూర్ చౌరస్తాలో ఆపరేషన్ ముస్కాన్ టీం తనిఖీలు

**మానవపాడు, జూలై10 ప్రభాతవార్త:** ఉండవల్లి మండల పరిధిలోని అలంపూర్ చౌరస్తాలో ఆపరే షన్ ముస్కాన్‌టీం సభ్యులు గురువారం తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా యాసిన్ మోటార్స్ నందు మెకానిక్‌గా పనిచేస్తున్న షేక్ అన్సార్ భాష(15)ను బాల కార్మికుడిని గుర్తించారు. మైనర్ బాలుడిని పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని వారు తెలిపారు. అనంతరం బాలుడిని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచినట్లు టీం సభ్యులు తెలిపారు. ముస్కాన్ టీం బృందం ఫిర్యాదు మేరకు మోటార్ యజమాని మహమ్మద్ షాషావలి పై ఎస్సై శేఖర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఆపరేషన్ ముస్కాన్ టీం సభ్యులు ఎండి మోహిన్ పాషా, కేశవ రావు, సుధారాణి, రాజు, ప్రకాష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



బాలకార్మికుడిని గుర్తించిన అధికారులు

## నేడు డబుల్ రోడ్డుకు భూమి పూజ

**వెల్దండ, జూలై 10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి అంబేద్కర్ విగ్రహం నుండి చారగొండ మండలం శిరసనగండ్లకు ఉన్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది గుండాల అంబరామలింగేశ్వర స్వామి దేవాలయంతో పాటు సిరసనగండ్ల సీతారామచంద్ర స్వాముల దేవాలయాలు ఈ రహదారి పైననే ఉన్నాయి. ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న డబుల్ రోడ్డు కల నెరవేరనున్నది. నేడు శుక్రవారం ఉదయం 11:45 నిమిషాలకు 40 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు శంకుస్థాపన పూజా కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు రోడ్ల భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో పాటు ఇతర ముఖ్య నేతలు పాల్గొంటున్న సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.

### మహిళలు తయారు చేసే

## ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం

■ హైదరాబాద్ ప్రత్యేక అధికారిని సౌజన్య

**నారాయణపేట ప్రతినిధి, జూలై10 ప్రభాతవార్త;** జిల్లాలో మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తామని ఇందిరా మహిళా శక్తి బజార్ శిల్పారము (హైదరాబాద్) ప్రత్యేక అధికారిని సౌజన్య తెలిపారు. గురువారం సింగారం మలుపు దారివద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో ఏర్పాటు చేసిన నారాయణపేట జిల్లా మహిళా సమైక్య ప్రత్యేక సమావేశానికి ఆమె తన బృందంతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత మహిళలకు వారు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించే నిమిత్తం మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. నారాయణ పేట జిల్లాలో మహిళల చేత తయారు చేసిన వెదురు ఉత్పత్తులు,ఎర్రకోట బంకమట్టితో ఆభరణాలు, చిక్కిల్లు, లడ్డులు, స్వీట్స్,నారాయణపేట కాటన్ చీరలు,దోతులు,చట్నీలు ,నూనెలు పల్లి,నువ్వులు, కొబ్బెర, సబ్బులు,అగర్ బత్తీలు, షాంపులు, కలంకారి వస్త్రాలు, తాటి ఆకుల వస్తువు తయారీ, జుట్టు బ్యాగ్స్, కారంపొడి,జొన్న రొట్టెలు మొదలగు మహిళా ఉత్పత్తులు అమ్ముకోవడానికి ఇందిరా మహిళా శక్తి బజార్ శిల్పారామం హైదరాబాద్ నగరంలో మార్కెటింగ్ కల్పిస్తామని మహిళలకు భరోసా కల్పించారు. ఐఎంఎస్ బజారుకు ఒకసారి వచ్చి సందర్శించాలని ఆమె సూచించారు. ఆమె సూచన మేరకు మహిళలు తప్పకుండా వస్తామని తెలిపారు.ఆ శిక్షణా కేంద్రంలో మహిళా ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించగా వాటిని చూసిన బృంద సభ్యులు అన్ని ఉత్పత్తులు బాగున్నాయని వీటికి శిల్పారామంలో స్టాల్ ఏర్పాటు చేస్తామని, మీరంతా అక్కడికి వచ్చి మీ ఉత్పత్తులు అమ్ముకోవచ్చని చెప్పడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ మొగులప్ప, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి, డిపిఎంలు, సీసీ లు జిల్లా సమైక్య అకౌంటెంట్, మహిళా ఎంటర్ ప్రినర్ పాల్గొన్నారు.



మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారిని సౌజన్య

## పాతపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

**ధన్వాడ, జూలై 10 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ధన్వాడ మండలంలోని పాతపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా ఆర్టీసీ డిపో సిఐ అలువేలుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ధన్వాడ మండల్ పిడిఎస్‌యు అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ పాతపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు చదువుల కోసం ధన్వాడ మండల కేంద్రానికి అలాగే జిల్లా కేంద్రానికి చుట్టూ 2,3కిలోమీటర్ల దూరం విద్యార్థులు నడవవలసి వస్తుందని దానివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని కొంత మంది చదువులు నిలిపివేస్తున్నారని అన్నారు. అందుకని నారాయణపేట నుండి నర్వపోయే బస్సును పాతపల్లి గ్రామంలోకి వచ్చి పోవాలని ఆయన అన్నారు. దానివల్ల విద్యార్థులు పై చదువుల కోసం పక్కన ఉన్న బిజ్వార్ కి పోవడానికి అలాగే నారాయణపేట జిల్లా కేంద్రంలో చదువుకోవడానికి అనుకూలంగా ఉంటుందని అన్నారు. వెంటనే ఆ గ్రామానికి బస్సు నడిపించాలని వారి డిమాండ్ చేశారు. ఒకవేళ లేని పక్షాన పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విద్యార్థులతో విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి ధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా నాయకులు సురేష్, పివైఎల్ డివిజన్ నాయకులు గణేష్, పాతపల్లి పిడిఎస్‌యు గ్రామ నాయకులు, అరవింద్, ప్రవీణ్, ఆంజనేయులు, రమేష్ పాల్గొన్నారు.




వినతిపత్రం సమర్పిస్తున్న పిడిఎస్‌యు నాయకులు

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి : పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.భాస్కర్

**నారాయణపేట టౌన్, జూలై10 ప్రభాతవార్త:** పెండింగ్‌లో ఉన్న 8000 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి, ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.భాస్కర్, జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ నిర్వహించారు. కలెక్టరేట్‌కు పోకుండా పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై కేటాయించిన విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రభుత్వ విద్య విధ్వంసానికి గురైందని తెలంగాణ సమాజం రేవంత్ రెడ్డిని గెలిపిస్తే నేడు కేసీఆర్ బాటలోని రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యాలయానికి కేటాయించిన బడ్జెట్ ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే సగానికి తక్కువ నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీలు అస్తవ్యస్తంగా ఉండి అసౌకర్యాల నడుమ నడుస్తున్నాయన్నారు. ఉన్న పాఠశాలలకు సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. ఇప్పటికైనాప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించే చర్యలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్య సంస్థలలో ఫీజులు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ప్రజా పోస్టులను భర్తీ చేయాలన్నారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలన్నారు.ప్రతి గ్రామానికి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడిపించాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు అజయ్, గౌస్, వెంకటేష్,మహేష్ గణేష్,సురేష్, రాజు,కృష్ణ,అంజి, పరశురాంతో బాటు తదితరులు ఉన్నారు.



కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

## ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు

కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలుపై ఊట్కూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల విమర్శ

**ఊట్కూర్, జూలై10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 100 రోజుల్లో 6 గ్యారెంటీలు 420 హామీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు 6 గ్యారెంటిలా అమలు దేవుడేరుగు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు. కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులతోపాటు ఇస్తానన్న తులం బంగారం ఇప్పటివరకు ఇవ్వలేదు, ఇప్పటివరకు మీ ప్రభుత్వం రెండు విడుదలలో ఎగ్గొట్టిన రైతుబంధు డబ్బులురైతులకు ఇవ్వండి, మీరు ఇస్తానన్న రైతు భరోసా డబ్బులు ఎలక్షన్ ముందు 15000 అని చెప్పి ఎలక్షన్ తర్వాత రూ.12,000వేసి చేతులు దులుపుకుంటు న్నారు. 2024 వానాకాలంలో రైతుబంధు వేయలేదు 2024,25 యాసంగిలో రైతు బంధు వేయలేదు 2025 వానాకాలంలో మీరు చెప్పిన రైతు భరోసా రూ.15000 వేలు అని చెప్పి రూ. 12000 వేలు వేసి చేతులు దులుపుకొన్నారు. రైతు హక్కుగా రావాల్సిన రైతు భరోసా లెక్క ఇదీ, వ్యవసాయ కూలీలకు రూ.12000 వేలు ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదు,ఈ సంవత్సరం యసంగిలో వడ్లకు ఇప్పటి వరకు బోనస్ వేయలేదు, మహాలక్ష్మి పథకంలోప్రతి మహిళకు రూ.2500 ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు వేయలేదు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500కే గ్యాస్ సిలిండర్‌అని చెప్పి ఇప్పటి వరకు గ్రామంలో సబ్సిడీ అందడం లేదు. వృద్ధులకు రూ.4000 వేలు పింఛన్ ఇస్తం అని చెప్పి కేసీఆర్ ఇచ్చిన రూ.2000 వేలు ఇస్తున్నారు. ఆడపిల్లలకు స్కూటీలు ఇప్పటి వరకు ఇవ్వలేదు.ప్రభుత్వ హాస్పిటల్‌లో డెలివరీ అయిన ఆడపడుచులకు కెసిఆర్ కిట్టు ఇవ్వడం లేదు,యువ వికాసం పథకంలో బాగంగా విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డ్ ఇస్తాం అని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు కోరం శివరాజ్ రెడ్డి, వడ్లమొనప్ప,వడ్ల గంగాధర్ చారి, మైనార్టీ నాయకులు కాలిక్ హోటల్, అసిఫ్ జమాల్ ఖాన్, కుమ్మరి శ్రీకాంత్, ప్రశాంత్ కుమార్, వడ్డే పెద్ద హన్మంతు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

## ఘనంగా పాఠశాలల్లో గురు పౌర్ణమి వేడుకలు

◆ సమాజానికి మార్గదర్శకులు గురువులు ◆ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గువ్వని నవీన్

**లింగాల, జూలై 10 ప్రభాతవార్త:** సమాజానికి మార్గదర్శకులు గురువులని, వారి స్ఫూర్తితో నడుచుకోవడం వల్లనే వివిధ రంగాలలో స్థిరపడి సమాజంలో గుర్తింపు పొందుతున్నారని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గువ్వని నవీన్ అన్నారు. గురువారం గురు పౌర్ణమి సందర్భంగా వేద వ్యాసుడు చిత్రపటానికి పూల మాలలు వేసి వేడుకలను జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లింగాల, అవుసలికుంట ప్రాథమిక పాఠశాలలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవజాతి అంతటికి మంచి ఆధ్యాత్మిక వారసత్వాన్ని మిగిల్చి వెళ్ళాడు. కాబట్టి వ్యాసున్ని మానవాళి అంతటికి గురువుగా భావిస్తారని చెప్పారు. వేద కాలపు సంస్కృతినంతా నాలుగు వేదాల్లో ఆయన సంకలనం చేసిన తర్వాత ఆయన్ను వేద వ్యాసుడుగా పోలుస్తూ వేద వ్యాసుడు జన్మదినాన్ని గురు పౌర్ణమి వ్యాస పౌర్ణమిగా జరుపుకుంటున్నట్లు వెల్లడించారు. అన్ని వేళలో గురువుకు ప్రత్యేక గౌరవం పొందుతున్నప్పటికీ వ్యాస మహాముని పుట్టినరోజున మరింత ప్రత్యేకత ఉందని అందుకే ఈ రోజున తమ జీవితానికి మార్గనిర్దేశం చేసే గురువులను ఉపాధ్యాయులను పెద్దలను పూజించి వారి ఆశీర్వాదాలు పొందడం ఆనాదిగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, కిషోర్,శంకర్,శ్రీకాంత్, ఇల్లెందుల శ్రీనివాసులు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న బిజెపి నాయకులు

## శక్తిపీఠం ఆధ్వర్యములో ఘనంగా గురుపూర్ణిమ ఉత్సవాలు

**నారాయణపేట రూరల్, జూలై10 ప్రభాతవార్త:** స్థానిక శక్తిపీఠంసంత్ మఠ మూల మహాసంస్థానంలో అత్యంత వైభవంగా గురుపూర్ణిమ ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ప్రప్రథమంగా వ్యాస పూజను నిర్వహిం చి శక్తి పీఠం మార్గదర్శకులైన ఊట్కూర్ యజ్ఞనారాయణ పురోహిత్‌కి శక్తి పీఠం వ్యవస్థాపకులు డా. స్వామి శాంతానంద పురోహిత్ చేతుల మీదుగా పాదపూజ, గురు వందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



## సీఎం రిలీఫ్ చెక్కు అందజేత

**భూత్పూర్,జూలై 10,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం తాటికొండలో గ్రామానికి చెందిన బోయ శ్రీనివాసులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రు.లక్షా పదివేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధు సూధన్‌రెడ్డి (జీఎంఆర్) అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎల్లటివెంకటేష్,రవీందర్‌రెడ్డి, నర్సింహులు,శ్రీధర్‌గౌడ్, మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అవధూత స్వామి పల్లకి సేవ

**నారాయణపేట టౌన్, జూలై10 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణంలోని సద్గురు అవధూత నరసింహ స్వామి మఠంలో గురువారం గురు పూర్ణిమ వేడుకలను మఠం కమిటి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష గురుపూజతోపాటు రుద్రాభిషేకం, బిల్వార్చన, గురుపాదుక పూజ, పుష్పా లంకరణ, మృత్యుంజయ, గురు గాయత్రి మహాయజ్ఞం, భజన సంకీర్తనలతో పల్లకి సేవ అనంతరం మహా మంగళ హారతివ సర్వదర్శనంవ అన్నప్రసాద వితరణ నిర్వాహించారు.కార్యక్రమంలో మఠం కమిటి సభ్యులు, భక్తులు, పట్టణ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంప్యూటర్లపై అవగాహన

**మద్దూర్, జూలై10 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలో గురువారం స్థానిక జియుపిఎస్ స్కూలుకు కోస్గి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీములు కంప్యూటర్ పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబ విద్యార్థి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కంప్యూటర్ పై అవగాహన కల్పించడం కోసం ఈ పరికరాలు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారదా, సీఆర్పి కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, నరసింహారెడ్డి, సంతోష్, పాఠశాల చైర్మన్ వాసవి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

**మక్తల్ టౌన్, జూలై 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గుర్లపల్లి గ్రామంలో భూమిపూజ చేయడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు కొత్త మాలే రూప, సురేందర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ శ్రావణి, గ్రామ పెద్దలు ఇంటి ముగ్గులు వేశారు.

## నేడు నర్వలో మహిళా శక్తి సంబరాలు

**నర్వ, జూలై 10 ప్రభాతవార్త:** నేడు నర్వ మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా కళాజాత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఏపిఎం వనిత కుమారి తెలిపారు. కార్యక్రమాన్ని ఉదయము 8:30ని.లకు నిర్వహించడం జరుగుతుంది. మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు, ఇతర సంఘ సభ్యులతోపాటు మండలంలోనిఆయా గ్రామాల మహిళా సంఘాలసభ్యులుఅధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే తపస్ లక్ష్యం

### జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ

**నారాయణపేట, జూలై10 ప్రభాతవార్త:** నారాయణపేట మండల పరిధిలోని కొల్లంపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా తపస్ పని చేస్తుందని అన్నారు. సభ్యత్వ అభియాన్ కార్యక్రమానికి ఆయన హాజరై పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చిన్న నరసింహులు,మండల నాయకులు శ్రీహరి,మల్లేష్, భీమేశ్వరి,నరేష్,కృష్ణారెడ్డి,మల్లేష్,మౌనిక,నవ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రెండు నెమళ్ళు అప్పగింత



**మానవపాడు, జూలై 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అమరవాయి గ్రామ శివారులో గాయపడి నడవలేని స్థితిలో ఉన్న రెండు జాతీయ పక్షులు నెమళ్ళను గ్రామస్తులు గుర్తించారు. అనంతరం వాటిని స్థానిక పోలీస్ స్టేషన్ నందు అధికారులకు అప్పగించారు.ఎస్సై చంద్రకాంత్ ఆధ్వర్యంలో నెమళ్లను పరిశీలించి వెటర్నరీ డాక్టర్లకు సమాచారం అందించగా వారు వచ్చి గాయపడిన నెమళ్లకు చికిత్స అందించారు.అనంతరం నెమళ్ళను ఫారెస్ట్ అధికారులకు అప్పజెప్పినట్లు చంద్రకాంత్ తెలిపారు.

## సైనిక పాఠశాలకు ఎంపికైన విద్యార్థిని

**దామరగిద్ద, జూలై10 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం కాన్కుర్తి గ్రామానికి చెందిన గిద్దే రితుషా రెడ్డి తండ్రి గిద్దే శ్రీనివాస్ రెడ్డి, సైనిక్ పాఠశాల ఏడవ తరగతికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినికి గ్రామస్తులు, నాయకులు అభినందనలు తెలియజేశారు.

### భూములు కోల్పోతున్న రైతులకు..

## ప్రభుత్వ పరిహారం ఆమోదయోగ్యం కాదు

**నారాయణపేట టౌన్, జూలై 10 ప్రభాతవార్త:** నారాయణపేట కొడంగల్ ప్రాజెక్ట్ క్రింద భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం మార్కెట్‌రేట్‌ను దృష్టిలో పెట్టుకుని పరిహారం అందివ్వాలని భూనిర్వాషితులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నారాయణపేట పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన భూనిర్వాశిత రైతుల సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు జి వెంకట్రామారెడ్డి, జిల్లా కన్వీనర్ మచ్చందర్‌గౌడ్‌లు మాట్లా డుతూ ప్రభుత్వఅధికారులు రైతులను భయపెట్టి,ప్రలోభ పెట్టి భూములు తీసుకోవాలను కోవడం సరైన పద్ధతి కాదన్నారు. భూముల ధరలు బయట ఎకరం ముప్పైలక్షల నుండి కోటి రూపాయలవరకు నడుస్తుందన్నారు.దీన్ని దృష్టిలో పెట్టుకుని 2013చట్ట ప్రకారం మూడింతలు కలిపి ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పదమూడు,పద్నాలుగు లక్షలు ఇస్తామనడం ఆమోద యోగ్యం కాదన్నారు. ప్రభుత్వం ఎక్కడైనా ఈరేటుకు భూమి కొనుగోలు చేసి చూయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు ఆమోదయోగ్యమైన పరిహారం ఇవ్వాలని కోరారు.సమావేశంలో పాల్గొన్న రైతులు సరైన పరిహారం ఇవ్వకపోతే భూములు ఇచ్చే ప్రసక్తి లేదన్నారు. సమావేశంలో భూనిర్వాసితుల సంఘం జిల్లా నాయకులు గోపాల్,అంజిలయ్య,మహేష్ కుమార్,రైతులు ధర్మరాజు,లక్ష్మీకాంత్, కేశవ్, నారాయణ, నర్సిములుగౌడ్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

**ఊట్కూర్, జూలై 10 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల కేంద్రం యంకంపేట వీధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రామ పెద్దలు పూజ చేసిలబ్ధిదారులకు భూమి కొలతలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సెక్రెటరీ, శ్రీనివాస్‌రావు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు, యజ్ఞేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, ఎం.బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలి

■ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల టౌన్, జూలై10, ప్రభాతవార్త:** రైతులు ఆర్థికంగా మెరుగుపడేలా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పూర్తిస్థాయి అవగాహన కల్పించి, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో వ్యవసాయ మౌలిక సదుపాయాల రుణాలు, ఆయిల్ పామ్ సాగు, సంబంధిత వ్యవసాయ రుణాల అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వ పథకాలు కీలకం కావడంతో, వాటిని ప్రతి రైతుకు చేరవేసి సద్వినియోగం చేసుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నానో సాంకేతికత ఆధారిత ఎరువుల వినియోగం ద్వారా తక్కువ పరిమాణంలో అధిక ప్రభావాన్ని పొందుతూ, మట్టిసారాన్ని కాపాడడం ద్వారా పంటల ఉత్పాదకతను పెంచాలని సూచించారు. చిన్న ఆహార ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించేందుకు ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ట్ పథకం ద్వారా 35శాతం వరకు పెట్టుబడిపై సబ్సిడీ లభిస్తుందని వివరించారు. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి పథకం ద్వారా రైతులు మరియు వ్యవసాయ సంస్థలు రూ.2 కోట్ల వరకు రుణాలను 3 వడ్డీ సబ్సిడీతో గోదాములు, కోల్డ్ స్టోరేజ్‌లు, ప్రాసెసింగ్ యూనిట్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడుతోందని తెలిపారు. పశుసంవర్ధక అభివృద్ధికి నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ అమలు చేయబడుతోందని, ఇందులో పశుపాలకులు, గొర్రెలు, మేకలు పెంచే రైతులు 50 శాతం వరకు సబ్సిడీ పొందే అవకాశముందని పేర్కొన్నారు. మత్స్యకారుల కోసం ప్రవేశపెట్టిన కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ద్వారా రూ.50,000 వరకు రుణం లభిస్తుందని తెలిపారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రధాన మంత్రి ఉపాధి హామీ పథకం ఉపయోగపడుతుందని, 25-35 శాతం సబ్సిడీ లభిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఇచ్చే ఉత్తమ అవకాశం కావడంతో, అంతర పంటల ఆదాయం, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై రాయితీలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు రైతులకు స్థిర ఆదాయాన్ని కల్పిస్తున్నాయని, అధికారులు వీటిపై రైతులకు పూర్తి అవగాహన కల్పించి విజయవంతమైన రైతులనురోల్ మోడల్స్‌గా చూపిస్తూ ఇతరులను ప్రోత్సహించాలని సూచించారు. పంట సీజన్‌కు క్రాప్ బుకింగ్ ప్రక్రియను సమయానికి, సరైన విధంగా పూర్తి చేసి, రైతులకు అవసరమైన వనరులు ముందుగానే అందేలాచర్యలు తీసుకోవాలనిఅన్నారు. వ్యవసాయ అధికారులు, పశుసంవర్ధక, మత్స్య శాఖ అధికారులు ప్రతి గ్రామ పంచాయితీ, రైతు వేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతులకు సమాచారాన్ని సులభంగా అందించేలాబ్యాంకులు కూడాసహకరించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను ప్రతి రైతు ఉపయోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, ఎల్.డి.యం శ్రీనివాస రావు, ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి, జిల్లా ఉద్యానశాఖ అధికారిఅక్బర్, నాబార్డ్ అధికారులు మనోహర్‌రెడ్డి, భుజంగ రావు, పశుసంవర్ధకశాఖ అధికారి వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ అధికారి షకీలా భాను, మండల వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్



సమావేశానికి హాజరైన అధికారులు

## జూరాలకు స్వల్పంగా తగ్గిన వరద

**- లక్షా5వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో - 10 గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 10, ప్రభాతవార్త:** జూరాల డ్యామ్‌కు వరద స్వల్పంగా తగ్గింది. గురువారం జూరాలకు 105,000క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 3.773 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్ హౌస్‌కు 29,920క్యూసెక్కులు, స్పిల్‌వే ద్వారా 66,450 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నది. అదేవిధంగా బీమా లిఫ్టు -1కు 1,300 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ లిఫ్ట్ కు 315 క్యూసెక్కులు, ఆర్డీఎస్ కెనాల్ కు 150 క్యూసెక్కులు, ఎడవ కాలువకు 770, క్యూసెక్కులు, కుడి కాలువకు 400క్యూసెక్కులు, సమాంతర కాలువకు 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 1,00,609 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.

**882 అడుగులకు చేరుకున్న శ్రీశైలం:** శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 3గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతున్నది. కర్ణాటక నుంచి కృష్ణా నదికి భారీగా వరద జలాలు రావడంతో జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో నమోదవుతున్నది, దీంతో ప్రాజెక్టు నీటిమట్టలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులగాను ప్రస్తుతం 882.80 అడుగులకు చేరుకున్నది. ఇక నీటి నిల్వలు 215 టీఎంసీలకుగాను 203.4290 టీఎంసీలకు చేరుకున్నాయి. ప్రాజెక్టు మూడు గేట్లను 10అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. కాగా భారీ ఇన్‌ఫ్లోతో ఏపీలోని పోతిరెడ్డిపాడుతో పాటుగా తెలంగాణలోని మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి నీళ్లు విడుదల చేస్తున్నారు. అలాగే కుడి గట్టు జలవిద్యుత్ కేంద్రానికి 32,237, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రానికి 35,315 క్యూసెక్కులు ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలకు విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. ప్రస్తుతం ప్రాజెక్టుకు జూరాల నుంచి 29220 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 51,883 క్యూసెక్కుల నీళ్లు వచ్చి డ్యాంలోకి చేరుతున్నాయి.

## మా అక్క పేరుమీద రెండెకరాలుంటే నిరూపించు..

మొదటి పేజీ తరువాయి భాగం..

సమంజసమని, తిరిగి పదేపదే పాత బజారుకు రోడ్డు లేదు అని చెప్పడంలో ఎమ్మెల్యే ఆంతర్యం ఏమిటో తెలుపాలన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే అనవసరపు, విషయాలు మాట్లాడొద్దని, బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని చిల్లర రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, నాయకులు నాగిరెడ్డి, పిట్టల మురళి, పాలెం సుదర్శన్ గౌడ్, పాలాది రామ్మోహన్, కోట్ల ప్రశాంత్ రెడ్డి, దేవా, ఉమా శంకర్ గౌడ్, నందకిషోర్ గౌడ్, రఘురాంగౌడ్, మన్నెం గోవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, ఇమ్ము, బికేఆర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయాన్ని పాటిస్తూ పదవుల నియామకం

మొదటి పేజీ తరువాయి భాగం..

ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ పదవులు, ప్రభుత్వ పదవుల్లో అన్ని వర్గాలకు అవకాశాలు కల్పించేలా సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయాలు తీసుకొని నియామకాలు చేపడుతామని అన్నారు. సమావేశంలో నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, టీజీఎంఎఫ్సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడాచైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీచైర్మన్ ఆనంద్‌గౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు వేణుగౌడ్, ప్రధాన కార్యదర్శులు సంజీవ్‌మదిరాజ్, మిథున్‌రెడ్డి, నాయకులు వినోద్ కుమార్, ఎన్‌పి వెంకటేశ్, ప్రశాంత్‌రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, సీజే బెనహర్, జహీర్ అఖ్తర్, వసంత, అజ్మత్‌అలీ తదితరులు పాల్గొన్నారు. సుమకుమార్ పార్టీనాయకులు, కార్యకర్తలతో సమా వేశం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలని కోరారు.

## హెల్త్ క్యాంపు విజయవంతం

**నర్వ, జూలై 10 ప్రభాతవార్త:** నర్వ మండల కేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన ఇంటెన్సిఫైడ్ హెల్త్ క్యాంపు విజయవంతం అయ్యిందని నారాయణపేట జిల్లా వైద్యాధికారి కే జయచంద్ర మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిని రికార్డులను తనిఖీ చేశారు. రోగులను పరిశీలించి మెరుగైన వైద్యాన్ని అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేయాలన్నారు. 161 మందికి పరీక్షలు నిర్వహించిగా పాజిటివ్ రావడం జరిగిందని పిఓఎన్టిఈపి డాక్టర్ సత్య ప్రకాష్ రెడ్డి అన్నారు. నర్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఎన్సీడీ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, సి హెచ్ఓ రామునాయక్, ఎస్‌టిఎల్ఎస్ శ్రీధర్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు హాజరు కావడం జరిగింది.

## ఎస్సైగా పదోన్నతి పొందిన జయరాములుకు సన్మానం

**పెబ్బేరు, జూలై 10 ప్రభాతవార్త :** పెబ్బేర్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పనిచేసిన జయరాములుకు ఎస్ఐగా ప్రమోషన్ వచ్చి నారాయణపేటకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యుగంధర్‌రెడ్డి, డా. భరత్ కుమార్‌రెడ్డి, నాయకులు వీరస్వామి, రామకృష్ణ, శ్రీనివాసులు, రాములుయాదవ్ భక్తుల వెంకటయ్య తదితరులు పాల్గొని సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## వైభవంగా వీరధర్మజ మాణికేశ్వరి మాత జన్మదినోత్సవం

**నారాయణపేట టౌన్, జూలై10 ప్రభాతవార్త:** నారాయణపేట పిడిమర్రి రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ మాణికేశ్వరి మాత వ్యాసాశ్రమంలో గురువారం అమ్మవారి 92వ జన్మదినోత్స వ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి డోలారోహణ కార్యక్రమం అనంతరం గణపతి పూజ, అమ్మవారి పాదపూజ, గాయత్రి యజ్ఞం, అనంతరం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బండిశివరాం రెడ్డి, వాల్వేకర్ నికేతన్, దశరథ్, తమ్మలి సత్యనారాయణ, విఠల్ చిల్లాల్, కె.శ్రీనివాస్, శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న డిఏలు, పిఆర్సి వెంటనే ప్రకటించాలి

**ఊట్కూర్, జూలై10 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండలంలోని పగిడిమర్రి అమీన్పూర్, ఓబులాపూర్, తిప్రాస్‌పల్లి, కొల్లూరు, సమిస్తాపూర్, పెదపొర్ల, చిన్నపొర్ల, ఎడవెల్లి గ్రామాలలో తపస్ మెంబర్షిప్ అభియాన్‌లో భాగంగా ఘనంగా మెంబర్షిప్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ జిల్లా కార్యదర్శి శేషప్ప మండల సమన్వయకర్త రవీందర్ నాయక్ మండల అధ్యక్షులు కృష్ణలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తపస్ నిరంతరం పోరాటం చేస్తుందని దాంట్లో బాగంగానే పెండింగ్‌లో ఉన్న నాలుగు డి.ఎలు, పిఆర్సి వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందని అలాగే ప్రస్తుతం ప్రమోషన్లు అందరికీ కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా సమన్వయ కర్త నర్సింగప్ప, మాణిక్ ప్రభు, మీడియా ఇన్చార్జ్ కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, మండల మహిళా కార్యదర్శి అనిత, మండల నాయకులు వెంకట్ రెడ్డి, తిరుపతి నాయక్, శ్రీనివాస్, రామేశ్వర్ రెడ్డి, కృష్ణ, కల్పన, కావ్య, ప్రవీణ్, భార్గవి, గీత, స్వరూప్ రాజ్, గీతాబాయి, రజిత, రవలిక, సోహైల్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించే ఏకైక సంఘం పీఆర్టియూ

**నారాయణపేట టౌన్, జులై 10 ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే ఏకైక సంఘం పిఆర్టియు అని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వై.జనార్దన్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి నారాయణరెడ్డి అన్నారు అన్నారు. నారాయణపేట మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సహ అధ్యక్షులు నారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శి నర్సింగ్ రావు హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేసే ఏకైక ఉపాధ్యాయ సంఘం పిఆర్‌టియు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు యం.రఘువీర్, మహేష్, కల్యాణి, జిహెచ్‌ఎంలు సునీత, భారతి, ఉపాధ్యాయులు వెంకటేష్, నవీన్ కుమార్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**వెల్దండ, జూలై10 ప్రభాతవార్త:** మండలంలోని గుండాల ఏకలవ్య గురుకుల విద్యాలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురుపూర్ణిమ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా సంగీత గురువులు మంకాల దిలీప్ రాజన్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుపూర్ణిమ, ఆషాఢ మాసంలో పౌర్ణమి రోజున జరుపుకునే పండుగ అని, గురుపౌర్ణమి రోజున గురువులను, ఆధ్యాత్మిక మహానుభావులను గౌరవించడం ఆనవాయితీ అని గురువుల యొక్క ఆశీస్సులు పొందితే విశేష ఫలితాలు లభిస్తాయని, అలాగే గురువుల పట్ల భక్తి భావనతో ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుమన్ కుమార్, ఉపాధ్యాయులు కోడంభాస్కర్, చంద్రబాబు, సంగీత, గురువులు సర్వజ్ఞ, వినోదిని, శ్రీనివాస్, మోజెస్, జాషువా, వీరస్వామి, రాజ్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్, జూలై10 ప్రభాతవార్త:** గురు పౌర్ణమి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో శిరిడి సాయిబాబా దేవాలయంలోప్రత్యేక పూజలునిర్వహించిచారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్నేహ మిత్రమండలి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంనిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టినఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు, స్నేహమిత్ర మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







మంత్రి సతీమణికి జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, జూలై 10ప్రభాతవార్త:** గురు పూర్ణిమ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు, యువజన శాఖ మంత్రివర్యులు డా వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ అర్చకులు మంత్రి సతీమణిని శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రవికుమార్, మండల అధ్యక్షులు గణేష్ కుమార్, పూజ శివ, హేమసుందర్, వాకిటి శ్యామ్, వాకిటి హనుమంతు, నాగరాజ్, ఓబ్లేష్, కావలి తాయప్ప, వేణు గౌడ్ మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**నారాయణపేట ప్రతినిధి, జూలై10 ప్రభాతవార్త:** జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గురుపూర్ణిమ ఉత్సవాలు నిర్వహించారు. గురువారం రోజు స్థానిక గొడుగు గేరీ హనుమాన్ ఆలయంలో జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో వేదాలను రచించిన వాన్‌కి, మాత మాణికేశ్వరికి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజ్ మాట్లాడుతూ మన ఆదిగురు వేద వ్యాసుడు రచించిన వేదాల వల్ల సమస్త మానవాళికి విజ్ఞానాన్ని అందించారు. ప్రతిసారి మనము కూడా వేదవ్యాసం స్మరించుకొని వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. త్వరలో ముదిరాజ్ భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.

## జాగ్రత్తలు తీసుకోవాలి

**- పోలీస్,అటవీ,రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలి**
**- వీరన్నపేట చిరుత సంచారంపై కలెక్టర్ విజయేంద్ర బోయి సమీక్ష**





**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై10 ప్రభాతవార్త:** గుర్రం గట్టు(వీరన్నపేట) పరిసరాల్లో చిరుత సంచరిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్.పి డి. జానకి తో కలిసి అధికారులతో గురువారం కలెక్టర్ కార్యాలయం లో సమీక్షా సమావేశం నిర్వహించారు. చిరుత సంచారంతో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు ఉత్పన్నం కాకుండా సంబంధిత అధికారులు అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ, పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గుర్రంగట్టు గ్రామ పరిసరాలలో చిరుత పులి సంచారం కనిపిం చటం వల్ల, గ్రామస్థులు తమ భద్రత కోసం జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ డి. జానకి మాటాడుతూ పోలీస్ యంత్రాంగం తరపున కూడా అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. చిరుత పులి సంచార ప్రాంతాలలో పహారా బలగాలు, డ్రోన్లు, నైట్ విజన్ కెమెరాల ద్వారా గమనిస్తాం. ప్రజల భద్రత కోసం అదనపు బందోబస్తు ఏర్పాటు చేశాం. ఎవరైనా చిరుతను చూసినట్లయితే వెంటనే 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి."అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్శివేంద్ర ప్రతాప్, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, ఆర్డీవో నవీన్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, అటవి శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో మహిళా ఆత్మహత్య

**మద్దూర్, జూలై 10 ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందులతో ఓ మహిళ పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధమగ్నాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఈనెల 8వ తేదీ రోజు జోగు మౌనిక అనే మహిళ ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగడంతో ఆమెను హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రోజు మృతి చెందినట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. ఈమెకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని తెలిసింది.

## సకలదేవతల ఆలయంలో గురుపౌర్ణమి

**జడ్చర్ల, జూలై10, ప్రభాతవార్త:** సకలదేవతల ఆలయంలో గురువారం గురు పౌర్ణమి బ్రహ్మోత్సవాల భాగంగా భక్తిగానల హరిదీక్షితులు సుబ్రహ్మణ్యం వారిచే భక్తి ప్రవచనాలు భక్తి గేయాలు సాయిబాబా, అన్నమయ్య కీర్తనలు మారుమోగించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రతిఒక్కరిలో భక్తి భావన పెంపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆషాడ మాసం గురుపౌర్ణమి సందర్భంగా సంస్కారభారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ కళాకారులకు నర్సయ్య, తబలిస్ట్ కృష్ణయ్య, కీబోర్డ్ ప్రసాద్, మృదంగం కళాకారులకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహిళా భక్తులు సకల దేవత కమిటీ సభ్యులు కాలనీ వాసులుపాల్గొన్నారు .

## మెనూ ప్రకారం వడ్డించాలి

**- భోజనంలో నాణ్యత పాటించకుంటే చర్యలు**
**- హాస్టళ్లను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి**





హాస్టళ్లలో వంట గదులను తనిఖీ చేస్తున్న కమిషనర్ లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, జూలై10, ప్రభాతవార్త:** ప్రభుత్వ హాస్టళ్లలో భోజనం మెనూ ప్రకారం వడ్డించాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి నిర్వాహకులను ఆదేశించారు. జడ్చర్లలోని పలు హాస్టళ్లను ఆయన తనిఖీ చేశారు అన్ని వంటగదులు, వంట సామాగ్రి, స్టాక్ రిజిస్టర్లు, సానిటేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులను భోజన వసతులు ఎలావున్నాయి. హాస్టల్ లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని, తాజా కూరగాయాలను ఉపయోగించాలని ఆదేశించారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని సైతంఅందిస్తున్నదని, విద్యార్థులు సదుపాయాలను సద్వినియోగం చేసుకొనిమంచి ఫలితాలు సాధించాలని సూచించారు.

## సీసీ రోడ్డు పనులను శంకుస్థాపన

**- అన్ని వార్డులలో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి**
**- పురపాలిక చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత**

**జడ్చర్ల, జూలై10, ప్రభాతవార్త:** జడ్చర్ల పురపాలిక పరిధిలోని 14వ వార్డు బక్క రాఘవులు కంపౌండ్ వీధిలో మున్సిపాలిటీ జనరల్ ఫండ్ రూ.4లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం పురపాలక చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక, కమిషనర్ లక్ష్మారెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. మున్సిపాలిటీలో అన్ని వార్డులలో సీసీ రోడ్డు నిర్మాణాలు, డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని చైర్‌పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి, నాయకులు కోనేటి నరసింహులు, రామ్మోహన్, నాగిరెడ్డి, మచ్చల శీను, వెంకటస్వామి గౌడ్, వెంకటేష్, పరమటయ్య, కోనేటి మురళి, శ్రీకాంత్, మోయిన్, బాలరాజు, శేఖర్, కాంట్రాక్టర్ కృష్ణారెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ పుష్పలత

## శిశువుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు ఇంటి వాతావరణంలో పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శిశు గృహాలనిర్వహణలో ప్రత్యేకతలను అందిస్తున్నట్లు వివరించారు. ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నామా, ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నామని కలెక్టర్కు వివరించారు. చిన్నారులు ఆహ్లాదకర వాతావరణంలో పెరిగేందుకు పార్కునుపరిశీలించి ప్రతిరోజు పిల్లల్ని పార్క్‌లో ఆడించాలని తెలిపారు పిల్లలకు ఉపయోగపడే ఆటలు ఆడించాలనిఅన్నారు. ప్రతి ఒక్క చిన్నారి ఆరోగ్య వివరాలు సేకరించి వారికి సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం డైట్ కాలేజీలో నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించి నిర్మాణ పనుల ప్రగతి తెలుసుకున్నారు. డైట్ కళాశాల విద్యార్థినిలు ఏర్పాటు చేసిన ఒక రోజు ఎగ్జిబిషన్ కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

## చైన్ సిస్టం వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు

మొదటి పేజీ తరువాయి భాగం.

నష్టం జరుగుతుందని అన్నారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్పే అది మోసమని గ్రహించాలి. లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్‌లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్‌లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకే ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

**నారాయణపేట, జూలై10 ప్రభాతవార్త:** వర్షాకాలం మొదలవుతున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో మండల కేంద్రాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిస్థాయిలో మందులు నిలువ ఉంచాలని జిల్లా అధ్యక్షురాలు శారద, ఉపాధ్యక్షురాలు లక్ష్మి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తి స్థాయిలో మందులు అందుబాటులో ఉంచాలి అలాగే ప్రైవేట్ ఆస్పత్రుల జిల్లాదగ్గర దోపిడీని అరికట్టి వాటిపై పూర్తి గావంచాలని అవసరమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళలకు అంబులెన్స్ సౌకర్యం చాలా చోట్ల పూర్తిస్థాయిలో వైద్యసిబందీ లేక ప్రైవేట్ ఆస్పత్రులకు ప్రజలు వైద్యం కోసం ప్రవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని అలాంటి వాటిపై పూర్తిగా జిల్లా వైద్యాధికారులు దృష్టి సారించాలని అన్నారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మెడికల్ ప్రోగ్రాం ఆఫీసర్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సావిత్రమ్మ, మంజుల, నరసమ్మ, పద్మమ్మ, టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం

**మక్తల్ టౌన్, జూలై10 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణ కేంద్రం యందు శ్రీ చైతన్య పాఠశాలలో ప్రతినెల నిర్వహించే "స్మార్ట్ లివింగ్" ప్రోగ్రాంలో భాగంగా బుధవారం జరిగిన గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలోవిద్యార్థిని విద్యార్థులచే మొక్కలను నాటించి మొక్కల యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంభాస్కర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫింగర్ ప్రింట్ డివైస్‌తో ఆకస్మిక తనిఖీలు

**నారాయణపేట రూరల్, జూలై10 ప్రభాతవార్త:** నారాయణపేటజిల్లా కేంద్రంలో దొంగతనాల నివారణకు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఎక్లాస్‌పూర్ ప్రధాన రహదారిపై ఫింగర్ ప్రింట్ డివైస్‌తో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కర్ణాటక నుంచి వచ్చే పోయే వాహనాలను, అపరిచిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు నిర్వహిస్తామని జిల్లా కేంద్రంలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగిన, కనిపించిన వెంటనే ప్రజలు లోకల్ పోలీసులకు లేదాడయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**దామరగిద్ద, జూలై 10 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి చేతుల మీదుగా దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన సాత్విక విజయ్‌కి సీఎంర్ చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి నాయకులు వెంకట్రామరెడ్డి, రంజిత్ పాల్గొన్నారు.

## తప్పిపోయిన ఎంనోనిపల్లి వాసి

**ధన్వాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**ధన్వాడ, జూలై10 ప్రభాతవార్త:** ధన్వాడ మండలంలోని యంనోనిపల్లి గ్రామానికి చెందిన బోయ రాములు తండ్రి సాంతప్ప (51) గత 15 రోజుల క్రితం గొర్రెల కాపరిగా జీతం నిమిత్తం అదే గ్రామానికి చెందిన కుర్వ నక్కమూతి మల్లప్ప దగ్గర గొర్రెలు కాయడానికి జీతం ఉన్నాడు. ఈ గొర్రెల మేత కోసం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం కూచిపూడి తండా దగ్గర మేపుతున్నారు ఆగొర్ల దగ్గర నుండి బోయ రాములు తప్పిపోయాడని గురువవారం ఆయన కుటుంబ సభ్యులు ధన్వాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఎవరికైనా కనిపిస్తే ఫోన్ నెంబర్‌కి 9963345102 సమాచారం ఇవ్వగలరు.

## గున్ముక్ల గ్రామానికి మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ మంజూరు చేసిన ఎంపీ

**ధన్వాడ, జూలై10 ప్రభాతవార్త :** గున్ముక్ల గ్రామస్తులు, కార్యకర్తల కోరిక మేరకు ఎంపీ నిధుల ద్వారా మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్‌ను స్థానిక ఎంపీ డికె అరుణమ్మ మంజూరు చేశారు. ఈ సందర్భంగా మండల, స్థానిక నాయకులు, గ్రామస్తులు కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించి కాంట్రాక్టర్‌తో పనులు ప్రారంభించారని. గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎంపీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏబీవీపీ మండల కన్వీనర్‌గా రేణుకుంట్ల శ్రీకాంత్

**వెల్దండ, జూలై 10 ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ వెల్దండ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రశాంత్‌ను వెల్దండ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల కన్వీనర్‌గా మండలానికి చెందిన రేణుకుంట్ల శ్రీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలం కో కన్వీనర్‌గా రేణుకుంట్ల శివచరణ్, ఎస్ఎఫ్‌డి కన్వీనర్‌గా కొమ్మగోని నాగరాజు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమస్యల సాధనకు కృషి చేస్తానని విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు.